## 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన

# త్యాగశీలి సోనియమ్మ








**సోనియాగాంధీ పుట్టినరోజు తెలంగాణ ప్రజలకు పండగ రోజు**
**పార్టీకి నష్టం జరిగినా ఉక్కుసంకల్పంతో మాట నిలబెట్టుకున్న మాతృమూర్తి**
**అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది**
**ఇల్లందలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**
**కేక్ కటింగ్ చేసి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్**

వర్ధన్నపేట ప్రతినిధి,09డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్): 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి సోనియమ్మ అని సోనియా గాంధీ పుట్టినరోజు తెలంగాణ ప్రజలకు పండగ రోజు అని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ అన్నారు.సోమవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కు సంకల్పంతో 60 ఏళ్ల ఆకాంక్షను సోనియాగాంధీ సాకారం చేశారన్నారు.తెలంగాణ బిడ్డలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం పార్టీకి నష్టం జరిగినా..లెక్కచేయకుండా 60 ఏళ్ల తెలంగాణప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి సోనియాగాంధీ అని కొనియాడారు.కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మాట ఇస్తే తప్పరని, అందుకు నిదర్శనమే తెలంగాణ ఏర్పాటని అన్నారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. తెలంగాణ ప్రజలెవ్వరూ ప్రతిపక్ష నేతల మాటలు నమ్మవద్దని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్క హామీలు నెరవేర్చుకుంటూ ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు కర్ర మాలతి రెడ్డి, ఇల్లంద రాజరాజేశ్వర దేవస్థానం చైర్మన్ బుచ్చిమల్లు,మార్కెట్ డైరెక్టర్ ఎద్దు శ్రీనివాస్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లె పాక సమ్మయ్య,అక్బర్,మాజీ సర్పంచ్ మరుపట్ల సాయి,మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం, ఇల్లంద గ్రామపట్టి అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కొత్తపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి యాదగిరి గౌడ్,ల్యాబర్తి గ్రామపార్టీ అధ్యక్షుడు భాస్కర్, నల్లవెల్లి గ్రామపట్టి అధ్యక్షులు దిలీప్,ఎద్దు రాజు,గుంటి కుమార స్వామి,గడ్డం సమ్మయ్య,వన్నాల సదాశివుడు,అంబేద్కర్, పరశురాములు,దాదాసాహెబ్,రవి, పైడి,మంద భాస్కర్,బొమ్మెర స్వామి, మల్లెపాక సాయిలు, బూడిద శ్రీనివాస్,పోలపల్లి శ్రీనివాస్,సరోజన ,ఏరియా, బర్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

---

## ఆర్టీసీలో అప్రెంటిస్‌కు

# దరఖాస్తుల ఆహ్వానం





నల్గొండ ప్రతినిధి,09డిసెంబర్ (తరంగాలు): బీకాం బీఎస్సీ (కంప్యూటర్), బీటెక్ మెకానికల్ అండ్ డిప్లమా మెకానికల్ పూర్తి చేసిన ఉమ్మడి నల్గొండ(నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి) జిల్లా అభ్యర్థులు టీ జి ఎస్ ఆర్ టి సి నల్గొండ రీజియన్ పరిధిలో డిపోల్లో అప్రెంటిస్ చేసేందుకు దరఖాస్తు చేసుకోవాలని నల్గొండ రీజినల్ మేనేజర్ సోమవారం ఓ ప్రకటనలో కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు వెబ్ సైట్ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తామని తెలిపారు.దరఖాస్తు చేసుకొని రీజినల్ మేనేజర్ ఆఫీస్ , టీజీఎస్ఆర్టిసి నల్గొండ లొకేషన్ లో తమ అర్హత వివరాలను తేదీ.20.12.2024 లోగా పొందుపరచాలని,దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను అర్హత ప్రాతిపదికన నల్గొండ రీజియన్ లోని 7 డిపోలలో అవసరం మేరకు 3 సంవత్సరాలు అప్పరెంటీస్ ట్రైనింగ్ కు ఎంపికచేయడం జరుగుతుంది.కావున ఈ సదవకాశాన్ని వినియోగం చేసుకోవాలని కోరారు.

---

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్

## చెన్నారావుపేట మండల మహిళా కమిటీ ఎన్నిక



చెన్నారావుపేట, 09డిసెంబర్ (తరంగాలు) :నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చెన్నారావుపేట మండల మహిళా కమిటీ సభ్యుల కమిటీని వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్,వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ పరియంలో సోమవారం ఎన్నుకున్నారు.నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ) వరంగల్ జిల్లా మహిళా సెక్రటరీ బండి విజయ సూచన మేరకు చెన్నారావుపేట మండల మహిళా చైర్మన్ గా ముంజ లక్ష్మీ, మహిళా జనరల్ సెక్రటరీ గా కారుపోతుల శ్రీదేవి, సెక్రటరీ గా పింగళి రూప లను నియమిస్తున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్,వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ తెలిపారు.

---

## తెలంగాణ ప్రజలు సోనియాగాంధీకి

# రుణపడి ఉంటారు

**మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్**




చెన్నారావుపేట,09డిసెంబర్(తరంగాలు): తెలంగాణ ప్రజలు సోనియాగాంధీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు.సోమవారం తెలంగాణ తల్లి సోనియమ్మ జన్మదినం సందర్భంగా చెన్నారవుపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోలేనిదన్నారు. తెలంగాణ సమాజం సోనియాగాంధీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శిమంచాలసదయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్సిద్దేనరమేష్,కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాధు మధు సుధన్ రెడ్డి,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి పద్మ,మాజీ ఎంపీటీసీ దోని కమలమ్మ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరే కుమారస్వామి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్,మాజీ ఎంపీటీసీ లు ఆవుల రాములు,ఈర్యా నాయక్,రమ బాయ్ మైబుసింగ్ రాథోడ్ నాయకులు సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు,మల్లారెడ్డి మెంతుల రమేష్,కుండే కుమారస్వామి,కూస సుదర్శన్, పల్లకొండ కుమారస్వామి,పింగిలి అశోక్ రెడ్డి,జోరు వీరయ్య గౌడ్,తోట రాము,కొల విజయ్,జెపాల్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సు నాయక్,మహేందర్,వీరస్వామి,హనుమ నాయక్,నర్సింహా నాయక్,రవి నాయక్,మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కయాజ్,ఎస్సి సెల్ నాయకులు కణ్ణమ్,ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు గుగులోత్ నాని,సందీప్ గ్రామ నాయకులు ఎల్లగౌడ్,వెంకన్న,చిట్టె రవి రాంసింగ్ స్వామి,నాయక్ భద్రు నాయక్,వాలు నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు శోభన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.